# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 197 | మంగళవారం | 06 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




## విద్యార్థి రథసారధి..
## వాసుదేవ రెడ్డి

- టీఆర్ఎస్వీలో తనదైన ముద్ర
- కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇస్తే గెలుపు సునాయాసం
- టికెట్ ఇవ్వాలంటున్న యువ గ్రాడ్యుయేట్లు

7 లో..



వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి

అధికారులకు హుకుం జారీ చేసిన గ్రేటర్ కమిషనర్ రిజ్వానా బాషా

చెరువుల పరిరక్షణ కమిటీపై ఫైర్

గుర్రపు డెక్క తొలగించాలంటూ పలు మార్లు ఫిర్యాదు

అయినా స్పందించని బల్దియా

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్న కమిటీ సభ్యులు

# వీళ్లను గ్రీవెన్స్‌కు.. రానివ్వకండి!



వివరాలు 2లో..

వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకు కోపమొచ్చింది. నగరంలోని పలు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి చెరువులను పరిరక్షించాలంటూ పలు మార్లు ఫిర్యాదు చేసిన చెరువుల పరిరక్షణ కమిటీపై ఫైర్ అయ్యారు. గుర్రపు డెక్కను ఎప్పుడు తొలగిస్తారో చెప్పాలంటూ నిలదీసినందుకు ఒంటి కాలిపై లేచారు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ ఊగిపోయారు. వీళ్లను గ్రీవెన్స్‌కు రానివ్వకండి అంటూ అధికారులకు హుకుం జారీ చేశారు. వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలపై గ్రీవెన్స్‌కు వచ్చే వారికి సమాధానం చెబుతూ వాటిని త్వరిత గతిన పరిష్కరించేలా చూడాల్సిన కమిషనర్ ఫిర్యాదు దారులపైనే నోరు పారేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు మంగళవారం సమావేశమై కమిషనర్ చర్యలపై కలెక్టర్, సీడీఎంఏ, మునిసిపల్ కార్యదర్శికి ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు. - వరంగల్ వాయిస్, వరంగల్

## బాల్క సుమన్‌పై నిరసనల వెల్లువ

ఆయన దిష్టి బొమ్మల దహనం

చెప్పుల దండలతో నిరసన



8లో



8 లో..

## బాధితులకు బాసటగా భరోసా కేంద్రం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## రాముడు అందరి వాడు..



8లో..

ప్రజల అభీష్టం మేరకే బాలక్ రామ్ ప్రతిష్ఠాపన

ప్రతిపక్షాల ఆరోపణలు సిగ్గు చేటు | తెలంగాణలో 10 లోకసభ సీట్లు గెలుస్తాం..

అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి

# వీళ్లను గ్రీవెన్స్‌కు.. రానివ్వకండి!



**వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి**

**అధికారులకు హుకుం జారీ చేసిన గ్రేటర్ కమిషనర్ రిజ్వానా బాషా**

**చెరువుల పరిరక్షణ కమిటీపై ఫైర్**

**గుర్రపు డెక్క తొలగించాలంటూ పలు మార్లు ఫిర్యాదు**

**అయినా స్పందించని బల్దియా**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్న కమిటీ సభ్యులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వీళ్లను ఇంకోసారి గ్రీవెన్స్ కు రానీయకండి..వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి..అంటూ వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులకు హుకుం జారీ చేయడంపై చెరువుల పరిరక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నగరంలోని పలు చెరువుల్లో గుర్రపు డెక్క పేరుకుపోయి నీరు దుర్వాసన వస్తోందంటూ పలు మార్లు ఫిర్యాదు చేసినా స్పందించని కమిషనర్ అసలు ఈ సమస్యపై గ్రీవెన్స్ కు వచ్చే పరిరక్షణ కమిటీని అడ్డుకోవాలంటూ హెచ్చరికలు జారీ చేయడంపై మండిపడుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లోనే చెరువుల పరిరక్షణ కమిటీపై దుర్భాషలాడడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ ఏర్పాటు చేశారా లేక సమస్యలపై వచ్చే వారిని బెదిరించేందుకు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. కమిషనర్ చర్యలపై కలెక్టర్, సీడీఎంఏ, మునిసిపల్ కార్యదర్శికి ఫిర్యాదు చేయనున్నట్లు చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రకటించారు.

## ఎనిమిది సార్లు ఫిర్యాదు..

నగరంలోని భద్రకాళి చెరువు, చిన్న వడ్డెపెల్లి చెరువు, మట్టెవాడ కోట చెరువు, ఉర్సు రంగ సముద్రం, కట్ట మల్లన్న చెరువులో గుర్రపు డెక్క పెరిగి పచ్చిక మైదానాలను తలపిస్తున్నాయి. చెరువుల్లోని నీరు కలుషితమై దుర్వాసనను వెదజల్లుతోంది. దీంతో స్పందించిన చెరువుల పరి రక్షణ కమిటీ సభ్యులు గత మూడు నెలలుగా ఎనిమిది సార్లు వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. అయినా అధికారులనుంచి ఎలాంటి స్పందన రాలేదు. చెరువుల్లో గుర్రపు డెక్క రోజు రోజుకూ పెరిగిపోతూ చుట్టు పక్కల ప్రాంతాలకు విష వావులను వ్యాపింప జేయడంపై స్పందించిన చెరువలు పరిరక్షణ కమిటీ సోమవారం మరోమారు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసేందుకు వచ్చారు.



## ఆగ్రహంతో ఊగిపోయిన కమిషనర్..

బల్దియాలో నిర్వహించిన గ్రీవెన్స్ కు వచ్చిన చెరువుల పరిరక్షణ కమిటీ గుర్రపె డెక్క తొలగించాలంటూ మరోమారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఫోటోలతో సహా చెరువుల పరిస్థితిని వివరించారు. ఇప్పటికే ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. గుర్రపు డెక్కతో నీరు కలుషితం అవుతుందని, విష వాయువులతో చుట్టు పక్కల ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడుతున్నారంటూ విన్నవించారు. ఎప్పటి వరకు గుర్రపె డెక్క తొలగిస్తారో చెప్పాలంటూ నిలదీశారు. లేకుంటే ఇక్కడినుంచి కదిలేది లేదంటూ సూచించారు. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా నోటికి పని చెప్పారు. మీకు ఇష్టమున్న చోట చెప్పుకోండంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వీళ్లను గ్రీవెన్స్ కే రానివ్వకండి అంటూ హుకుం జారీ చేశారు. మరోసారి ఇదే సమస్యపై వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలంటూ అధికారులకు సూచించారు.

## మునిసిపల్ కార్యదర్శికి ఫిర్యాదు..

నగరంలోని భద్రకాళి చెరువు, చిన్న వడ్డెపెల్లి చెరువు, మట్టెవాడ కోట చెరువు, ఉర్సు రంగ సముద్రం, కట్ట మల్లన్న చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్కను తొలగించాలంటూ ఫిర్యాదు చేసిన చెరువుల పరిరక్షణ కమిటీపై బల్దియా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వీరిని గ్రీవెన్స్ కే రాకుండా చూడాలంటూ హుకుం జారీ చేయడంపై కమిటీ సభ్యులు మండి పడ్డారు. ఈ మేరకు మంగళవారం కాశిబుగ్గలోని చిన్న వడ్డెపెల్లి చెరువు పరిరక్షణ కమిటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవరసర సమావేశంలో ప్రధాన కార్యదర్శి సిలువేరు నగేష్, ఉపాధ్యక్షుడు పోతన వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి.క్రాంతికుమార్, కోశాధికారి మాటేటి అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు సిలువేరు శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలుగా చెరువుల పరిరక్షణ కోసం పాటుపడుతున్న కమిటీ సభ్యులను కమిషనర్ అవమానించడాన్ని, బెదిరింపులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా చేసిన ఏకగ్రీవ తీర్మాణాన్ని కలెక్టర్, సీడీఎంఏ, మునిసిపల్ కార్యదర్శికి పంపించనున్నట్లు ప్రకటించారు.

# మిల్లెట్‌తో ప్రయోజనాలు అధికం

## సీడీపీఓ విశ్వజ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అంగన్ వాడీ పిల్లలకు బాలామృతంతో పాటు మిల్లెట్ అందజేయడం ద్వారం అధిక ప్రయోజనాలు ఉంటాయనం సీడీపీఓ విశ్వజ తెలిపారు. ఉర్సు సుభాష్ నగర్ లోని బత్తిని సునీత అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం సీబీ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీడీపీఓ విశ్వజ మాట్లాడుతూ మిల్లెట్స్ వరుసగా మూడు రోజులు తినిపించాలన్నారు. కరీమాబాద్ సెక్టార్ సూపర్ వైజర్ మాధవి బాలామృతంలోని పోషకాలు, విటమిన్లను వివరించారు. వీటిని సేవించిన పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్ఎంఎస్సీ కమిటీ సభ్యులు అంగన్ వాడీ కేంద్రానికి 10 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణిలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి పాలాభిషేకం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ చిత్ర పటానికి మంగళవారం వెంకట్రామా జంక్షన్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్ తదితరుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రూ.200 కోట్లతో వరంగల్ జిల్లాలో ఏర్పాటు కానున్న టెక్నికల్ సెంటర్ (హబ్) పై వారు హర్షం వ్యక్తం చేశారు. టెక్నికల్ సెంటర్ వరంగల్ జిల్లాలో స్థాపించేందుకు మంత్రి చేసిన కృషిని అభినందించారు. ఈ సెంటర్ ద్వారా వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, గుల్లపల్లి రామకృష్ణ, మంద శ్రీనివాస్, సర్దార్ జస్టిర్ సింగ్, ఎండి తైమర్, పోలేపాక విశాల్ బాబు, కొండమీది సదానందం, వద్లూరి రాజేందర్, దౌడు నాగరాజ్, పోలేపాక అరుణ్, ఎల్లగొండ శ్రీనివాస్, మంద ఇమ్మానియేల్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, బోళ్ల సుజాత, ఇనుముల విజయ, జహీరాబి, పొడిశెట్టి సరళ దేవి, రామగిరి శ్రీవిద్య, ఓరుగంటి రేణుక, దామెరకొండ విజయలక్ష్మి, కొండపర్తి శ్రీలత, నాజియా లక్ష్మి, శ్యామల పాల్గొన్నారు.



# బొడ్రాయి ప్రతిష్ఠాపనకు రండి

## ప్రముఖులను ఆహ్వానించిన బొడ్రాయి కమిటీ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఎస్ఆర్ఆర్ తోటలో ప్రతిష్టించనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ గోడ ప్రతులను మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఆవిష్కరించారు. ఈ నెల 29న నిర్వహించనున్న భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. అనంతరం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ-రవిలను కలిసి గోడ ప్రతులను అందజేశారు. బొడ్రాయి కార్యక్రమంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, బొడ్రాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## భగత్ సింగ్ నగర్‌లో ఎమ్మెల్యే పర్యటన



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 2వ డివిజన్ గుండ్ల సింగారం భగత్ సింగ్ నగర్ లో మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్యటించి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, నీటి సమస్య మీద ప్రజలతో  చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 100మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్, భగత్ సింగ్ కాలనీ అధ్యక్షుడు దాసు, 2వ డివిజన్ అధ్యక్షుడు రఘు, మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి పుట్ట తిరుపతి కోశాధికారి కృష్ణ, యువకులు వివిధ ప్రజాప్రతినిధులు, మహిళ సోదరిమణులతో పార్టీలో చేరిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి కాని మేడారం జాతర పనులు



**వరంగల్ వాయిస్, ములుగు :** ఈనెల ఫిబ్రవరి 21 నుంచి మేడారం జాతర ప్రారంభం కానుంది. జాతరకు ఇంకా 14 రోజులే సమయం ఉండగా, మేడారం జాతరలో పనులు ఇంకా పూర్తికాలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం జాతరకు రూ. 75 కోట్లు నిధులను కేటాయించింది. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని ప్రభుత్వం నిధులు కేటాయించింది కానీ, అధికారుల నిర్లక్ష్యమో, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో ఇంకా పనులు పూర్తి కాలేదు. మంత్రి సీతక్క వారానికి రెండు రోజులు మేడారం జాతరలో పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ పనులు మాత్రం ఇంకా పూర్తి కాకపోవడంతో భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. త్వరగా పనులు పూర్తిచేసి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలని భక్తులు కోరుకుంటున్నారు.

## రెడ్డిపురం రోడ్ల సమస్యను పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 2వ డివిజన్ లో మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డి పురం విజయ లక్ష్మి కాలనీలోని పలు కాలనీల వాసులు ఎమ్మెల్యేను కలిసి రోడ్లు, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే నాగరాజు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## గావ్ చలో అభియాన్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** 19వ డివిజన్‌లో గావ్‌చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు ముచ్చర్ల ప్రభాకర్ చారి, పులిచెరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ ఉద్యోగులైన, శానిటేషన్, పేషెంట్కేర్, సెక్యూరిటీ సిబ్బంది కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సీకేఎం ఆసుపత్రిలో సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ గత 20ఏళ్లుగా చాలీచాలని వేతనాల తీసుకుంటూ పేద, బడుగు బలహీన వర్గాలకు సేవ చేస్తున్నారని, కానీ వీరికి శ్రమదోపిడికి గురిచేస్తున్నారని అలాగే  చట్ట ప్రకారం ఇవ్వాల్సిన పండుగ, జాతీయ, ఆర్జిత సెలవుల అమలు చేయాలన్నారు. అలాగే ఈనెల 16న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.  ఈ నెల 8న హాల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో డీసెంట్ ఫంక్షన్ హాల్ లో జరుగు సదస్సును విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వైద్య, ఆరోగ్య శాఖలైన, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (భోదనా ఆసుపత్రులు) వైద్య విధాన పరిషత్ పరిధి ఆసుపత్రుల్లోని శానిటేషన్, పేషెంట్కేర్, సెక్యూరిటీ విభాగాల్లో దాదాపు 20 వేల మంది ఉద్యోగులు థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ పేరిట గత 20 సంవత్సరాల నుంయి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా వీరి వేతనాలు పెంచలేదన్నారు. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న వారికి పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మెడికల్ అండ్ హెల్త్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి యాకూబ్, సీకేఎం హాస్పిటల్ అధ్యక్ష, కార్యదర్శులు కలకోట రాజు, నాగవెల్లి శంకర్, సక్కుబాయి శోభ, రఘు, వరప్రసాద్, సంధ్య, కళ్యాణి, పద్మ, అనిత, సురేష్, వీరన్న, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గొర్రె కుంటలోని ఆనంద ఆశ్రయ ఆవరణలో 60సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి  బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాన్ని ఆనంద ఆశ్రయ మేనేజింగ్ ట్రస్ట్  ఈటల సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు సేవలందించాలనే లక్ష్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వృద్ధులకు బీపీ, షుగర్ రక్త  పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జి.కిషన్ రావు, డా.టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది  గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, సతీష్, నరసింహ చారి, పోశాలు, ఆనంద ఆశ్రయ అనుముల యాదగిరి, ప్రీతి, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘సురక్షిత గ్రామ కార్యక్రమం’



**వరంగల్ వాయిస్, కొత్తగూడ :** మండలంలోని బొత్తవానిగూడెం గ్రామంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, మై ఛాయిస్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో “సురక్షిత గ్రామ కార్యక్రమం” నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ వలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఏ సమస్యలు లేని సురక్షిత గ్రామం కోసం గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో బాల్య వివాహాలు జరుగకుండా, బాలలపైన లైంగిక వేధింపులు జరగకుండా, బాల కార్మికులుగా ఉండకుండా, మానవ, బాలల అక్రమ రవాణా జరుగకుండా, గ్రామంలోని కుటుంబాలలో గృహహింసలు లేకుండా గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మహిళా, యువజన సంఘాలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలిసి కట్టుగా కృషి చేసి గ్రామాన్ని ఒక ఆదర్శ సురక్షిత గ్రామంగా తీర్చి దిద్దాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్, గ్రామ పంచాయతీ సిబ్బందికి సురక్షిత గ్రామ కార్యక్రమం బుక్ లెట్స్ ను పంపిణీ చేసి నేషనల్ యాంటీ సెక్స్ ట్రాఫికింగ్ హెల్ప్ లైన్ -18004198588కు టెస్టింగ్ కాల్ చేయించారు.

# మార్చి 3న చలో ఖమ్మం జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** భారతదేశంలో నూతన ప్రజాసామిక విప్లవ లక్ష్యంగా మార్చి 3న ఖమ్మంలో మూడు విప్లవ సంస్థలు ఐక్యత జాతీయ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ప్రజలు కదిలి రావాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు తొర్రూరులోని ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలలో మహాసభల కరపత్రాన్ని పంచుతూ ఖమ్మం సభకు రావలసిందిగా కోరారు. మనలో రోజురోజుకు పెరిగిపోతున్న అసహనాన్ని, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, ఆకలి చావులను రూపుమాపాలంటే విప్లవం ఒకటే పరిష్కారం అన్నారు. ఆ క్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ ఆర్ఐ, పీసీసీ సీపీఐఎంఎల్ అనే మూడు విప్లవ సంస్థలు ఐక్యమై వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల కష్టాలను బాధలను విస్మరించి ఇచ్చిన హామీలు మరిచి దేవుడు, గుడి, హిందుత్వం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని మండిపడ్డారు. 2024లో ఎన్నికల్లో వామపక్ష ప్రజాతంత్ర దేశ భక్తులంతా ఐక్యం కాకపోతే రానున్నది హిందూ ఫాసిస్టు రాజ్యమేనని నిన్న పార్లమెంటులో మోడీ మాట్లాడిన మాటలతో స్పష్టమైందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అది ఇచ్చిన రిజర్వేషన్లను పరమత సహనాన్ని రద్దు చేయనున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టడానికి దేశభక్తులంతా ఐక్యం కావాలని అన్నారు. ఇంకా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు హామీల గ్యారెంటీ అమలు వేగవంతం చేయాలని కోరారు. తొర్రూరు డివిజన్ నుంచి వేలాదిగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఊడుగుల రాములు, ఎరువు అనిల్, సెగ్గం యాకయ్య పాల్గొన్నారు.

మంగళవారం 06, ఫిబ్రవరి 2024
www.warangalvoice.net

# బాల్క సుమన్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** నియోజకవర్గ కేంద్రంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ ను ప్రేరేపిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి, మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. బాల్క సుమన్ నువ్వు ఒక చెప్పు చూపిస్తే పది చెప్పులతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని, అదే చెప్పులతో నీ మెడలో వేసి ఊరేగిస్తామని హెచ్చరించారు. ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయటం మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిపై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్, పింఢ్రాల రాందాసు, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుణగంటి కమలాకర్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్సారీ, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, ఐఎన్ టీయూసీ రామ్ శెట్టి వీరేందర్, మహబూబాబాద్ మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, సిరిపురం వీరు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి శాంతన్ రామరాజు, టౌన్ కార్యదర్శి బండారి చిరంజీవి, టౌన్ కార్యదర్శి విష్ణు, యువజన ప్రధాన కార్యదర్శి, నరేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, సురేందర్ చారి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, వార్డు కౌన్సిలర్లు డాన్ శీను, మైనార్టీ సెల్ నాయకులు నజీర్, హరి, నిమ్మల శీను, విట్టు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, కేయూ :** సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు వద్ద ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యూఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాకతీయ యూనివర్శిటీ ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్ మోహమ్మద్ పాషా మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగుల 1200మంది బలిదానాల శవాల పైన గద్దెనెక్కిన బాల్క సుమన్ మీకు కొంచెం మతిస్థిమితం ఉంటే ఆలోచించి మాట్లాడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిఏనుముల రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని హెచ్చరించారు. సెయింట్ పాల్ స్కూల్ అధినేత ఆనంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, వరంగల్ యూత్ కాంగ్రెస్ పశ్చిమ ప్రెసిడెంట్ కంచర్ల నాగరాజ్, ఎన్ ఎస్ యూఎల్ సెక్రటరీ ఆనంద్, ఓని శ్రావణ్, శివ, సాయి, సుజన్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరుణ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ రాహుల్ రెడ్డి, అఖిల్, సుధీర్, సునీల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్‌లో ..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 18వ డివిజన్ లో కొండా దంపతుల ఆదేశానుసారంతో సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బాల్క సుమన్ దిష్టి బొమ్మను డివిజన్ అధ్యక్షుడు జన్ను వివేక్ అధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను రవి, ఈసంపల్లీ ప్రభాకర్, జన్ను రమేశ్, ఐత సురేష్, సందెల లాజర్, మడిపల్లి సెబాస్టియన్, ఎం జాషువా, బల్ల సదానందం, బొక్క మోజెస్, బొక్క భాస్కర్, సర్వర్ పాష, ఎండీ పాషా, మహమూద్ పాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్, బారిగల ప్రకాశ్, ప్రణయ రాజ్, శేషు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ బాల్క సుమన్ తన స్థాయిని మించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కృష్ణ ప్రాజెక్టుపై గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలపై ప్రశ్నిస్తే తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి ముఖ్యమంత్రిని అనుచిత వ్యాఖ్యలతో ఎదురు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే మా యూత్ కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లు సుకుమార్ సతీష్, మండల నాయకులు చిందం రవి, రమేష్, కటయ్య, రఫీ, రాజేందర్, రవిపాల్, రాజు, మార్కండేయ, చిరంజీవి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో..



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం, దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ బాల్క సుమన్ ఇంకా అధికారంలో ఉన్నట్టు భ్రమలో ఉండి బలుపు ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హాల్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆప్పం కుమార స్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోడేపాక ప్రశాంత్, వనపర్తి నవీన్, తలగంపరాజు, పాడి వివేక్ రెడ్డి, బోట్ల రవీందర్, జిల శ్రీనివాస్, చాడ రవీందర్ రెడ్డి, బల్లు రమేష్, దేవు రమేష్, బందెల దామోదర్, మొగిలి, సురేందర్, విజేందర్, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంను విమర్శించే స్థాయి బాల్క సుమన్‌కు లేదు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ క్యాంప్ ఆఫీసులో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ వ్యాఖ్యలను భూక్య బాలు నాయక్ ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. బాల్క సుమన్ చిల్లర రాజకీయాలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదన్నారు. నీవు రాజకీయ వ్యభిచారి, బిచ్చగాడివి, సీఎం రేవంత్ రెడ్డిపై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకో, లేకుంటే నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు, లేకపోతే నీ నాలుక కోసేస్తామని మండిపడ్డారు. బేషరుతుగా ముఖ్య మంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు దరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్ పై ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోత్ విష్ణు నాయక్, వేణు నాయక్, మూడ్ సొమ్ము చవాన్, మోతీలాల్ నాయక్, నవీన్ రెడ్డి నరసింహారావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ‘బానిస కుక్క బాల్క సుమన్’



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యాడ శ్రీనివాస్ మాట్లాడుతూ బానిస కుక్క బాల్క సుమన్ నీవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు, నీవు కేసిఆర్ కేటీఆర్ ల బానిసవు, వాళ్ళు విసిరేసిన బొక్కను పట్టుకొని వేలాడుతున్నావని మండిపడ్డారు. బానిస కుక్క బాల్క సుమన్ గుర్తుపెట్టుకో రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన నీకు చెప్పుల దండలు పడడం ఖాయమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు సూర సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు పోరండ్ల వేణు, మంద నాగరాజు, కోలుగురి రాజేశ్వర్ రావు, ఎండీ రంజాన్ అలీ, పూజారి సాంబయ్య, చిన్నాల గోనాద్, బుర్ర రాజమౌళి, ఆలేటి రాజు, ఎండీ షఫీ, దిలీప్, గూడెల్లి సదన్ కుమార్, మహమ్మద్ అష్రఫ్, మెరుగు శ్రీనివాస్, పసుల విజయ, లక్కం వసంత, మడికొండ లలిత, తిరుపతి రావు, గొట్టే రమేష్, మచ్చ సుమన్, బొచ్చు భాస్కర్, ఏకు బొబ్బిలి, బొచ్చు సల్మాన్, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంత్, కుమార్, గోపి, సురేష్, రవికుమార్, హాజీ, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణ కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి ఆదేశానుసారంగా ఎమ్మెల్యే డా.మురళి నాయక్ ఆదేశాల ప్రకారం అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ ను ప్రేరేపిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. తదనంతరం టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి బాల్క సుమన్ పై కేసు బుక్ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్, పింఢ్రాల రాందాసు, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుణగంటి కమలాకర్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి, విజయలక్ష్మి, ఐఎన్ టీయూసీ రామ్ శెట్టి వీరేందర్, మహబూబాబాద్ మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 8న ఆశాల ధర్నాను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కరీమాబాద్ ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సమయపాలన లేని డ్యూటీలు వేసి మోయలేని అధిక పనిభారం మోపుతూ ఆశాలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల 8న వరంగల్ వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం (వరంగల్)ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగు ఆశాల ధర్నా కార్యక్రమం జయప్రదం చేయండని కోరారు. ఆశా కార్యకర్తలకు గత రెండు నెలల పెండింగ్ పారితోషికాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ.26000 చెల్లించాలని, ఏఎన్ సీల టార్గెట్ పేరుతో ఆశాలపై వేధింపులు అరికట్టాలని, ఫిక్స్ పారితోషికాలు చెల్లించాలని, ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్ అయిన ఆశాలకు రూ.10,000 పెన్షన్ చెల్లించాలని, 45వ ఐఎల్ సీ సిఫారుసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 8న ధర్నా కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఆశా, ఉశా కార్యకర్తలందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. బీజేపీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, పద్మ, రమ, సులోచన, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమకు తీరని అన్యాయం

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనేత రంగానికి తీరని అన్యాయం చేసిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. రూ.47.65 లక్షల కోట్ల బడ్జెట్ లో ముష్టి వేసినట్టుగా చేనేతకు కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తే చేనేతను సమూలంగా నిర్మూలించాలనేదే కేంద్ర ప్రభుత్వ విధానంలాగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా చేనేతన్నలకు ఉపాధి కల్పిస్తున్న ఈ రంగానికి కనీసం రూ.5000 కోట్లు కేటాయించి చేనేతల అభివృద్ధికి, సంక్షేమానికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు చేనేత సంఘాలు విజ్ఞప్తి చేసిన చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లే ఉందన్నారు.ప్రధానమంత్రి మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే విధానాలను మార్చుకోవాలని, చేనేత రంగాన్ని కాపాడేందుకు నేతన్నలను ఆదుకునేందుకు బడ్జెట్ లో సవరణలు చేసి చేనేతకు ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

## జిల్లా జీటీఏ ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల సాంబమూర్తి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు పెరుమాండ్ల సాంబమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేటులో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్ళుగా ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీటీఏ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ దుర్గం రవి, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ఇతర రాష్ట్ర, జిల్లా సంఘ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జీటీఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన సాంబమూర్తికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ ఖమ్మంలో జరిగే వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు తరలిరావాలని రావాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాందేవ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ లక్ష్మీదేవి పేట పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హరిత సమ్మయ్య మాట్లాడుతూ హక్కుల కోసం కలబడు, బాధ్యతల కోసం నిలబడు అనే నినాదంతో టీపీటీఎఫ్ సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ మహాసభలు ఉపాధ్యాయులు చైతన్యం కలిగించడానికి విద్యారంగ, సమాజ సమస్యలు ఉపాధ్యాయుడు గుర్తుతెరిగి పాఠశాలలో పనిచేయడానికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బండి సురేష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సర్వర్ స్వామి, గాయత్రి, తన్విరి, ఝాన్సీ, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) తీవ్రంగా కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ తెలిపారు. వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడలో మంగళవారం ఉదయం నిర్వహించిన జీటీఏ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సిన పదోన్నతుల గురించి రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, ఇతర రాష్ట్ర నేతల నేతృత్వంలో ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సంఘ బలోపేతంలో భాగంగా వరంగల్ జిల్లా జీటీఏ మహిళా అధ్యక్షురాలిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టేవాడకు చెందిన ప్రధానోపాధ్యాయులు కన్నం అరుణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాద్ ప్రధానోపాధ్యాయులు ఆర్.మాధవి, వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివనగర్ స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) పూస నరేంద్ర స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేటు స్కూల్ అసిస్టెంట్ (సోషల్) పెరుమాండ్ల సాంబమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారికి సంఘ పక్షాన శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కన్నం అరుణ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిచే జీటీఏ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగింది. జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ దుర్గం రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గుజ్జ వెంకటేశం, జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.బుచ్చిరెడ్డి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ రయ్యాల శ్రీధరాచార్యులు, జాయింట్ సెక్రెటరీ బి.గంగాధర్, జిల్లా మహిళా కార్యదర్శి సులోచన, వరంగల్ మండల అధ్యక్షుడు ఏ.కిరణ్, ఖిలా వరంగల్ మండలం అధ్యక్షుడు కే.భిక్షపతి, ఖిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శి డి.రఘు, మహిళా అధ్యక్షురాలు ఉమా కుమారి పాల్గొన్నారు.

## విద్యార్థులను హత్యచేసిన ఆటో డ్రైవర్‌కు ఉరి శిక్ష విధించాలి

### ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్ లో వార్డెన్, ఆటో డ్రైవర్ కలిసి ఇద్దరు పదో తరగతి చదువుతున్న విద్యార్థులను హత్య చేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. కానీ, ఇది ముమ్మాటికీ వార్డెన్. ఆటో డ్రైవర్ చేసిన హత్యే అని అన్నారు. కానీ ప్రజల దృష్టిని మళ్లించడానికి కట్టు కథలు అల్లుతున్నారని మండిపడ్డారు. హత్య జరిగి రెండు రోజులవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఎలక్షన్ల ముందు తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ప్రతి మహిళలకు రక్షణ కల్పిస్తామని బూటక మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేడు భువనగిరి ఎస్సీ హాస్టల్ లో హత్యలు జరుగుతుంటే కనీసం ఈ విషయంపై స్పందించకపోవడం సీఎంకు సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, సిగ్గుతెచ్చుకొని ఆ ఇద్దరి బాధిత విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్ ను విధుల్లోంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే హత్య చేసిన ఆటో డ్రైవర్ పై చట్టపరంగా అరెస్టు చేసి ఉరి శిక్ష విధించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా వ్యవస్థపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గణేష్, నిఖిల్, వంశీ, శ్రీకాంత్, సంతోష్, మోహన్, కిషోర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ నెలవారీ సమీక్ష



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం లో మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య హాజరయ్యారు. డిసెంబరు నెలలో మొత్తం నేర పరిశోధన గ్రేవ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్, మహిళలపై నేరం, పొక్సో చట్టం కేసులు, ఎస్సీ, ఎస్టీ, ఎన్ డీపీఎస్ చట్టం కేసులు, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్స్, హెచ్ఆర్ఎంఎస్ పై తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ నెలవారీ సమీక్ష లో చర్చించారు. ఈ సమీక్షలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ డీఎస్పీ సత్యనారాయణ, సీసీఎస్ డీఎస్పీ మోహన్, డీసీఆర్ బీ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్ స్పెక్టర్ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజుకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, మామునూర్ :** నాలుగో బెటాలియన్ సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బెటాలియన్ లో మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యేను నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి, బెటాలియన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కమాండెంట్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మామునూరు లైన్స్ లో పుట్టి అనితర సాధ్యమైన, ఉన్నత శిఖరాగ్రమైన ఐపీఎస్ స్థాయికి ఎదిగి, పదవి విరమణ గావించి ప్రజలకు సేవ చేయడానికి ఎమ్మెల్యేగా గెలిచి మన ముందుకు వచ్చిన కేఆర్ నాగరాజుకు నాలుగో బెటాలియన్ సిబ్బంది, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ తరపున అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నాలుగో బెటాలియన్ కు ఎల్లవేళలా అండగా నిలుస్తానని, నాలుగో బెటాలియన్ కు, నాలుగో బెటాలియన్ సిబ్బందికి ఏ సమయంలో ఎలాంటి అవసరం వచ్చినా తనను మొహమాటం లేకుండా అడగాలని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తనకు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నాలుగో బెటాలియన్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, సతీష్ బాబు ఎస్డీపీఓ, 43వ డివిజన్ కార్పొరేటర్ అరుణ విక్రమ్, జలగం అనిత రంజిత్, అధికారులు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళవారం 06, ఫిబ్రవరి 2024
www.warangalvoice.net

# పది స్థానాల్లో మాదే విజయం



## మాజీ మంత్రి ఈటల రాజేందర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, కనీసం పది స్థానాల్లో విజయం సాధిస్తామనం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రకటించారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ బీజేపీ వరంగల్ పార్లమెంట్ ప్రవాస యోజన సమావేశం పార్లమెంట్ కన్వీనర్ టి.కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ప్రభారి డాక్టర్ వి.మురళీధర్ గౌడ్, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంట రవి కుమార్, ఎడునుతల నిషిదర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధులు కీర్తి రెడ్డి, కృష్ణప్రసాద్, మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మార్తినెని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మోలుగురి భిక్షపతి, రాష్ట్ర నాయకులు కన్నేబోయిన రాజయ్య, మంద ఐలయ్య, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

## అయోధ్యకు తరలిన బీజేపీ శ్రేణులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అయోధ్య శ్రీరామ జన్మభూమి వద్ద భవ్య మందిరం నిర్మాణం పూర్తి కావడంతో శ్రీరాముడిని దర్శించుకోవడం కోసం మంగళవారం తొర్రూరు నుంచి బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు, రామభక్తులు తరలి వెళ్ళడం జరిగింది. తొర్రూరు పట్టణంలోని పాటిమీద రామ మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. గత 500సంవత్సరాలుగా హిందువుల పోరాటం ఫలితంగా నేడు అయోధ్య లో భవ్యమైన శ్రీరామ మందిర నిర్మాణం జరిగిందని, ఆదర్శ మూర్తి శ్రీరాముడు అందరికీ దేవుడు అని తెలిపారు. నరేంద్ర మోడీ వంటి సమర్థ నాయకత్వం వల్లనే యావత్ హిందూ సమాజం ఎదురుచూస్తున్న అయోధ్య శ్రీరామ జన్మభూమి వద్ద భవ్య మందిరం నిర్మాణం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్), పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, సీహెచ్ విజయ్ కుమార్, కాగు నవీన్, గట్ల భరత్, పప్పుశెట్టి సంతోష్, గంధం రాజు, నూకల నవీన్, కుమ్మరికుంట్ల శివ, సురేష్, హరీష్, నాగేష్, రాజ కుమార్, శ్రీనాథ్, ఉదయ్, శోభన్, మహేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకంపై అవగాహన



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్నగృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా పొందుటకు అర్హులైన విద్యుత్ వినియోగదారులను గుర్తించుట కోసం ఈ నెల విద్యుత్ బిల్లు జారీ చేసే సమయంలో ప్రతి వినియోగదారుడి నుంచి ఆహారభద్రతా కార్డు నంబరు, ఆధార్ కార్డు నంబరు, మొబైల్ ఫోను నంబరు సేకరించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ విషయమై డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బందితో తొర్రూరులోని కార్యాలయంలో మంగళవారం మహబూబాబాద్ ఎస్ ఈ జే.నరేష్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఈ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయబోతున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్దిదారుల్ని గుర్తించే ప్రక్రియలో సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేసి అర్హులైన ప్రతి వినియోగదారుడికి ఈ పథకం వర్తించేలా కృషి చేయాలని ఆదేశించారు. అందుకు అవసరమైన సూచనలు చేస్తూ సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో తొర్రూరు డివిజనల్ ఇంజినీరు జి.మధుసూదన్, తొర్రూరు డివిజన్ ఎడీఈలు, ఎఈలు, సబ్ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్‌హెచ్ఎం స్కీంలో పని చేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మంచిర్యాల జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్.సుబ్బారాయుడికి వినతి పత్రం అందజేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 16న సమ్మెలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులు పాల్గొంటారని తెలియజేయడం జరిగింది. నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ 2 నెలల వేతనాలు డిసెంబర్, జనవరి వేతనాలు వెంటనే చెల్లించాలని , గత సంవత్సరంలో 13రోజుల సమ్మె



చేశారని, వాటి వేతనం రాలేదన్నారు. వచ్చేనెల జీతం తో కలిపి ఇవ్వాలని కోరారు. డీఎంహెచ్ఓ డాక్టర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన వేతనాలు, సమ్మె కాలపు వేతనం వచ్చే విధంగా అధికారులతో మాట్లాడి వేతనం వచ్చే విధంగా చూస్తానని చెప్పడం జరిగింది. డీఎంహెచ్ఎం డాక్టర్.సుబ్బారాయుడు చేతుల మీదగా ఎన్ హెచ్ఎం మంచిర్యాల జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్ డాక్టర్ సుబ్బారాయుడు సాల్వాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, భాగ్యలక్ష్మి, సతీష్ కుమార్, ప్రవీణ, రజిని, నవీన్, దేవయా తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

### ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్ బీ నర్సంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం బి.మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ పాల్గొని మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం మరి కొన్ని రోజులలో ముగిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 20శాతం మాత్రమే నిధులు విడుదల కాక, దాదాపు 4000వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు భవిష్యత్ దృశ్య పెండింగ్ లో ఉన్నస్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బీ జిల్లా నాయకులు మోహన్ నాయక్, పవన్ కళ్యాణ్, ప్రవీణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



**వరంగల్ వాయస్, మరిపెడ :** ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటూ ఆశా వర్కర్ల స్థితిగతులను మరిచిపోయిన కేంద్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను ఆర్థికంగా విద్య, వైద్య పరంగా అప్పుల ఊబిలోకి నెట్టి వేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మరిపెడలో ఆశా వర్కర్లందరూ సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న ఆధ్వర్యంలో ఆ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న జరగబోయే కార్మిక, కర్షకుల సమ్మెను జయప్రదం చేయడానికి వేలాది మంది కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ రవికి సమ్మె నోటీసుని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ ఉప్పలయ్య, ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు ఆసియా బేగం, కార్యదర్శి ఉపేంద్ర, కోశాధికారి సునీత, సబ్ సెంటర్ బాధ్యులు సునీత, శారద, లలిత, శైలజ, సుల్తాన్ బేగం, భార్గవి, రమాదేవి, శారద, జ్యోతి, రేణుక, జి జ్యోతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో టెక్నికల్ హబ్ సెంటర్లను ఏర్పాటు చేసినందుకు వరంగల్ తూర్పు నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి గిరి పుష్ప నారగోని సప్న మురళి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కొండా సురేఖ కొండ మురళి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ డెలిగేటర్ నల్గొండ రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, కొమ్మల సందీప్, చిమ్మని వేణు, శేషు, దీప్, నీలం మధు, సుందరగిరి శ్రీనివాస్, సూరి, హరి, మంజీత్ సింగ్ , జన్ను అరవింద్, కూచన రవీందర్, పూర్ణేందర్ రెడ్డి, జంగం ప్రభాకర్, హుస్సేన్, రాజ్ కుమారి, మహిళా నాయకురాలు శృతి, నీరజ, హరిత, నజీమా, రమాదేవి, లత, సుమలత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# విద్యార్థి రథసారధి.. వాసుదేవరెడ్డి



- గడ్డం కేశవమూర్తి

**టీఆర్ఎస్వీలో తనదైన ముద్ర**

**కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితులు**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇస్తే గెలుపు సునాయాసం**

**టికెట్ ఇవ్వాలంటున్న యువ గ్రాడ్యుయేట్లు**

**ఉద్యమ రథసారథి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుతో యువ నేత కల్వకుంట్ల తారక రామ మార్గదర్శనంలో పోరాటాల పుట్టినిల్లు, లోగిలి అయిన కాకతీయ యూనివర్సిటీని తెలంగాణ ఉద్యమ కదరంగానికి కదిలించిన యువ కెరటం, విద్యార్థి రథసారథి డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యములో కీలక భూమిక పోషించిన వాసుదేవ రెడ్డి టీఆర్ఎస్ అధినేత వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమే నేత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందారు. రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా ఎంతో మందికి బాసటగా నిలిచిన వాసుదేవ రెడ్డికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే యువ గ్రాడ్యుయేట్లు సైతం వాసుదేవ రెడ్డికి అవకాశం కల్పిస్తే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతుందంటున్నారు.**

## ఉన్నత విద్యావంతుడు..


బాల్యం నుంచే కష్టపడే మనసత్వం కలిగిన వాసుదేవ రెడ్డి ఇంటర్ చదువుతూనే విద్యారంగ సమస్యలు, తెలంగాణ ప్రాంత అస్తిత్వంపై అవగాహన పెంచుకున్నారు. ఎల్ బీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉద్యమాల కేంద్రమైన కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీలో చేరి విద్యార్థి నాయకుడిగా రాటు తేలారు. ఎంఏ, బీఈడీ, పీహెచ్ డీ చేసిన వాసుదేవ రెడ్డి దివంగత కాళోజి నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి అందించిన బావజాలంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష రగిలించింది. వారితో ఉన్న అతి సాన్నిత్యంతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడం నేర్పించింది. కేసీఆర్ ఆమరణ దీక్షకు వారం రోజుల ముందే కాకతీయ యూనివర్సిటీలో నవంబర్ 23, 2009న విద్యార్థి సంఘాలు అన్నిటిని ఐక్యం చేసి వేలాదిమంది విద్యార్థులతో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు ఉద్యమ రథసారథి కేసీఆర్, సిద్ధాంతకర్త జయశంకర్ సార్ హాజరయ్యారు. ఈ సభ మలిదశ విద్యార్థి ఉద్యమానికి నాంది పలికింది. సభాధ్యక్షుడిగా వాసుదేవ రెడ్డి కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించిన ప్రత్యేక గుర్తింపు పొందారు.

## సీమాంధ్ర నేతలను గడగడలాడించిన నేత..

కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఆలోచనలతో తన కార్యచరణ మరింత మెరుగుపరచుకొని కేయూ విద్యార్థి వ్యవస్థాపక చైర్మన్ గా తన నాయకత్వంలో వరంగల్ సీమాంధ్ర పార్టీల నాయకులకు నిద్ర లేకుండా చేశారు. కేయూ విద్యార్థులను తన ఉద్యమ కార్యచరణ ఎత్తుగడలతో తెలంగాణ వ్యతిరేక శక్తులను తరిమికొట్టారు సీమాంధ్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అప్పట్లో 2012 డిసెంబర్ 22న కాకతీయ ఉత్సవాలకు వరంగల్ వస్తున్నాడని తెలిసి తన సహచర విద్యార్థులతో కలిసి వెళ్లి అతడు ప్రయాణించే బస్సుపై కొడిగుండ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనతో అప్పటి సీమాంధ్ర ప్రభుత్వం ఆయనపై రౌడీషీట్ కూడా నమోదు చేసి కర్కశంగా ప్రవర్తించింది. విద్యార్థి నేతపై ఇలా రౌడి షీట్ ఓపెన్ చేయడం అప్పట్లో పెను దుమారాన్ని రేపింది. ఈ ఘటనతో వాసుదేవ రెడ్డి నాయకత్వం, పోరాటపటిమా తెలంగాణ వ్యాప్తమైంది. నాటి ఉద్యమ కాలంలో 150 కేసులు నమోదు కాగా అప్పటి సీమాంధ్ర ప్రభుత్వం పలుమార్లు వరంగల్ సెంట్రల్ జైలుకు పంపించింది. జైలులో కూడా ఖైదీలకు తెలంగాణ ఆవశ్యకతపై అవగాహన కల్పించి వారు కూడా జైల్లో నిరసన దీక్షలకు దిగేలా పురమాయించిన ఘనత వాసుదేవరెడ్డికి దక్కుతుంది. ఇలాంటి ఘటనలే కాకుండా మిలియన్ మార్చ్, మహబూబాద్ ప్రతిఘటన, సాగరహారం సకల జనుల సమ్మె, పోరాట రూపం ఏదైనా వాసుదేవ్ రెడ్డి కేయూ విద్యార్థులు తరపున ముందు వరుసలో నిలబడ్డారు.

## సామాజిక కార్యక్రమాల్లోనూ..

సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ వాసుదేవ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఏదో రకమైన సాయం చేస్తూ వారికి అండగా ఉంటున్నారు. ఇంకో పక్క వికలాంగులకు, అనాథలకు సహాయ సహకారాలు అందించడంలో అందే వేసిన చేయిగా గుర్తింపు పొందారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆనాడు ఆపదలో ఉన్న వారిని ఆదుకునే కార్యక్రమాన్ని కూడా క్రమం తప్పకుండా ముందుకు తీసుకెళ్లారు.



## టీఆర్ఎస్వీలో ప్రత్యేక భూమిక..

- 2001 నుంచి 03 వరకు ఎల్బీ కళాశాల అధ్యక్షుడిగా
- 2004-06 వరకు కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఇన్చార్జిగా 2006-07 వరంగల్ అర్బన్ జిల్లా ఇంచార్జిగా వ్యవహరించారు.
- 2007-09 సంవత్సరం వరకు వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా, 2009-15 వరకు విద్యార్థి విభాగం రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా ఉంటూ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూనే మరోపక్క ఉద్యమంలో విద్యార్థి జేఏసీలో క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన విద్యార్థి యోధుడు.
- టీఆర్ఎస్వీలో ఉంటూనే కేయూ విద్యార్థి జేఏసీలో కీలక బాధ్యతలు నిర్వహించారు.
- 2009 నవంబర్ 18న 12 విద్యార్థి సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి వాసుదేవరెడ్డిని చైర్మన్ గా ఎన్నుకున్న తర్వాత కేయూ లో అనేక పోరాటలు నిర్వహించి ఆనాటి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను జిల్లాలో తిరగకుండా అడ్డుకుంటూ తెలంగాణ కోసం రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.
- డిగ్రీ చదువుతున్న రోజుల్లో తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ లో కీలక పాత్ర పోషిస్తూ అందరినీ ఆనాడు తెలంగాణ ఉద్యమం వైపు నడిపించే దిశగా వారిని చైతన్యం చేయడంలో ప్రధాన భూమిక పోషించారు. కేసీఆర్ చూపిన మార్గంలో పయనిస్తూ టీఆర్ఎస్ లో ఒక విద్యార్థి నాయకుడిగా ముందు వరుసలో ఉన్నారు. 2001-2003 వరకు తెలంగాణ గ్రాడ్యుయేషన్ లో పనిచేశారు.





## రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో 2017 నవంబర్ 29న మొదటిసారిగా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యారు. దీంతో ఆనాటి ప్రభుత్వంలో అనేక మంది వికలాంగులకు నేనున్నానంటూ ఒక ఆపన్న హస్తాన్ని అందించారు. వారి ఇబ్బందులను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వంచే అనేక కార్యక్రమాలను రూపొందించారు. ప్రభుత్వం ఇచ్చే సహాయ ఉపకరణాలే కాకుండా ప్రైవేటుగా అనేక కంపెనీలతో చర్చించి వారికి చేయూత నందించంలో ముందు వరుసలో ఉన్నారు. సోషల్ కార్పొరేట్ రెస్పాన్స్ కింద ఫండ్స్ కలెక్ట్ చేసి అనేకమంది వికలాంగులకు గిఫ్ట్ స్మైల్ కింద వీల్ చైర్స్, త్రీవీలర్స్, మోటర్ బైక్స్ లాంటి అనేక ఉపకరణాలను అందించారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో మూడు టర్మ్ లు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా అనేక సేవలందించి అటు ప్రభుత్వానికి చెడ్డ పేరు లేకుండా కార్పొరేషన్ లో మంచి పేరు తెచ్చుకొని వికలాంగుల మన్నన పొందిన నాయకుడు వాసుదేవ రెడ్డి.

## పెండ్లికి హాజరైన సీఎం..

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వాసుదేవరెడ్డిపై ఉన్న అభిమానంతో మే 27, 2017 న ఆయన వివాహానికి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్ లో వరంగల్ కు విచ్చేసి వివాహ పెద్దగా వ్యవహరించి నూతన దంపతులను ఆశీర్వదించడం అప్పట్లో సంచలనంగా మారింది. ఇంతటి అదృష్టం ఉన్న వాసుదేవ రెడ్డికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇస్తారనే ప్రచారం పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా సాగుతోంది.



వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 06, ఫిబ్రవరి 2024
www.warangalvoice.net



# రాముడు అందరి వాడు..

## ప్రజల అభీష్టం మేరకే బాలక్ రామ్ ప్రతిష్ఠాపన

## ప్రతిపక్షాల ఆరోపణలు సిగ్గు చేటు

## తెలంగాణలో 10 లోకసభ సీట్లు గెలుస్తాం..

## అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాముడిపై బీజేపీ రాజకీయాలు చేస్తుందనేది అవగాహన లేని వాళ్లు చేస్తున్న ఆరోపణలని అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. దేశాయిపేట్ రోడ్డులోని కేఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న బీజేపీ పార్టీ ఆఫీసులో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య శ్రీ బాల రామ్ మందిర్ దర్శన్ అభియాన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామాలయం దేశ ప్రజలందరికీ చెందుతుందన్నారు. రాముడంటే సత్యానికి, ధర్మానికి, విశ్వాసానికి నిదర్శనమన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజలంతా దర్శనం చేసుకుంటున్నారన్నారు. ప్రతిపక్షాలు రాముడిపై రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ ఎప్పుడు ప్రజల మనసెరిగి పని చేస్తుందని గుర్తు చేశారు. హిందుత్వాన్ని, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే కాంగ్రెస్ నైజమని ఆరోపించారు. ప్రజలంతా రాముడి దర్శనం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 10 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. మోడీ దేశ రక్షణ కోసం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సంక్షేమం ప్రతీ ఇంటికి చేరుతుందన్నారు. మోడీ అందిస్తున్న పాలనకు తెలంగాణ ప్రజలు సైతం ఆకర్షితులవుతున్నారని, దీనికి నిదర్శనం అసెంబ్లీ ఎన్నికలేనని స్పష్టం చేశారు. మొదటిసారి జిల్లాకు వచ్చిన అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి గంట రవికుమార్ భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, వన్నాల వెంకటరమణ, గడల కుమార్ యాదవ్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బండి సాంబయ్య యాదవ్, మల్లాడి తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్ మరియు పదాధికారులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌పై నిరసనల వెల్లువ

## ఆయన దిష్టి బొమ్మల దహనం, చెప్పుల దండలతో నిరసన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై నిరసనలు వెల్లువెత్తాయి. ఆయన దిష్టి బొమ్మలను దహనం చేశారు. చిత్ర పటాలకు చెప్పుల దండ వేశారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ యువజన కాంగ్రెస్ ఇంచార్జి మేకల సాయి కిరణ్ రెడ్డి సూచనలతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోడిపాక గణేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం చేసి హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ సిటీ మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ రావు, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోడిపాక గణేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్షంలో సరిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కేదారి భారద్వాజ్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగపురం తరుణ్, 5వ డివిజన్ యూత్ అధ్యక్షుడు రెవెల్లి రాకేష్, శక్తి సూపర్ షీ వరంగల్ కో–ఆర్డినేటర్ గోవిందు శ్వేత, కాంగ్రెస్ నాయకులు కందికొండ రాజు, వై.భాస్కర్, పెనాల సదానందం, పుట్ట మహేందర్, సందీప్, యాదగిరి, లల్లు, అఫ్రోజ్, సాయి రాజ్, సాయి కుమార్, చరణ్, గోకుల్, యశ్వంత్, సన్నీ, అఖిల్, పుణ్ణం, బబ్బి, కుశల్ పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా భరోసా కేంద్రం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ వాయిస్, క్రైం :** లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డీజీపీ రవి గుప్తాతో అడిషనల్ డీజీపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం సీపీ జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డీసీపీ సీతారాంతో కలిసి శిలా ఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బందితో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్దన్ రెడ్డి, కృష్ణతో పాటు వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు, ఎసైలు, భరోసా కేంద్రం సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సాంప్రదాయాలతోనే జాతర నిర్వహించాలి

## మావోయిస్టు పార్టీ కీలక డిమాండ్లు

**వరంగల్ వాయిస్, మేడారం :** మేడారం జాతరలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు జయశంకర్–మహబూబాబాద్–వరంగల్ (2)–పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి వెంకట్ పేరుతో మంగళవాకం ఓ లేఖ విడుదలైంది. ఆదివాసీ సాంప్రదాయాలతోనే జాతర నిర్వహించాలని, మేడారం జాతరలో ఆ ప్రసాదమే అందించాలంటూ కీలక డిమాండ్లు పెట్టారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సమయం దగ్గర పడుతున్నా జాతర పనులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. వాళ్ళు నిర్లక్ష్య వైఖరితో పనులను నత్తనడకన సాగుతున్నాయని, నాసిరకం పనులను చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండి పడ్డారు.

# టెక్స్‌టైల్ పార్క్ అక్రమాలపై విచారణ జరిపిస్తా..

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, మడికొండ :** మడికొండ టెక్స్ టైల్ పార్క్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. టెక్స్ టైల్ పార్కులో నిరక్షరాస్యులైన లబ్ధిదారులకు జరిగిన అన్యాయంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా మడికొండ టెక్స్ టైల్ పార్క్ లో బిల్డర్స్, బ్యాంకర్స్, సొసైటీ పాలకవర్గం చేతిలో మోసపోయిన బాధితులు మంగళవారం ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. తమకు అన్యాయం చేస్తున్నారంటూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మడికొండ టెక్స్ టైల్ పార్క్ లో జరిగిన అవినీతి అక్రమాలు తన దృష్టికి వచ్చాయన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం కార్యాచరణ మొదలు పెడతానని హామీ ఇచ్చారు. మోసపోయిన సభ్యుల్లో పి.లక్ష్మీనారాయణ, బోద్దుల శ్రీను, గుంటి ఐలయ్య, నల్ల కేశవులు, గందె యాదగిరి, కుమ్మరి కుంట్ల రాజన్న, ఆముదాల కుమారస్వామి, శంకరయ్య, టి.శంకర్రావు, గోపి, బెల్లం శ్రీనులతో పాటు 50 మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.

# అనధికార నిర్మాణాల తొలగింపు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జీడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 39 డివిజన్ ఏకశిలా నగర్, శివ నగర్ ప్రాంతాలలో అనధికారికంగా సిల్ట్ లో నిర్మించిన కట్టడాలు, పెంట్ హౌస్ లను మంగళవారం పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, డీఆర్ ఎఫ్ అధికారులు సంయుక్తంగా తొలగించారు. టీఎస్ బీ పాస్ లో మంజూరైన నక్షను ఖచ్చితంగా పాటిస్తూ ఎలాంటి డీవియేషన్ లేకుండా నిర్మాణాలు చేయాలని సూచించారు. అనధికారికంగా స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏసీపీ సుష్మ, పట్టణ ప్రణాళిక అధికారులు, పోలీసు అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com